ఉంది కూడా. అంగీకరించిన దాన్ని ఆరంభంలో మీకు అందించాను. ఏమంటే లేఖనాల ప్రకారమే క్రీస్తు మన పాపాలకోసం చనిపోయాడు. 4 లేఖనాల ప్రకారమే ఆయనను పాతిపెట్టడమూ, మూడో రోజున ఆయనను సజీవంగా లేపడమూ జరిగింది." 1 కొరింతు 15:1-4.

"మనం పాపాల విషయంలో చనిపోయి నీతిన్యాయాలకోసం బ్రతకాలని ఆయన తానే తన శరీరంలో మన పాపాలు మ్రానుమీద భరించాడు. ఆయన పొందిన దెబ్బల మూలంగా మీకు ఆరోగ్యం కలిగింది." 1 పేతురు 2:24

"మనలను దేవుని దగ్గరకు తేవడానికి న్యాయవంతుడైన క్రీస్తు న్యాయం తప్పినవారికోసం పాపాల విషయంలో ఎప్పటికీ ఒకే సారి బాధలు అనుభవించాడు. శారీరకంగా ఆయన చంపబడ్డాడు. దేవుని ఆత్మచేత సజీవమయ్యాడు." 1 పేతురు 3:18

"కాని, ఆయన మన అక్రమ కార్యాలకోసమే గాయపడ్డాడు. మన అపరాధాల నిమిత్తమే ఆయనను నలగ్గొట్టడం జరిగింది. మనకు శాంతి కలిగించే శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన దెబ్బల మూలంగా మనకు ఆరోగ్యం కలిగింది. మనమందరమూ గొర్రెలలాగా తప్పిపోయాం. మనలో ఒక్కొక్కరం సొంత త్రోవకు తొలగిపోయాం. యెహోవా మన అందరి అపరాధాలను ఆయనమీద మోపాడు." యెషయా 53:5,6.

"నా గొర్రెలకోసం నా ప్రాణం ధారపోస్తాను. . . .నా ప్రాణం ఎవరూ తీయరు. నా అంతట నేనే దానిని ధారపోస్తాను. దానిని ధారపోయడానికీ దానిని మళ్ళీ తీసుకోవడానికీ నాకు అధికారం ఉంది." యోహాను 10 : 15,18.

పై వచనాలన్నీ ప్రభువు మన కోసం చనిపోయాడని చెబుతున్నాయి. ఆయనది ప్రత్యామ్నాయమైన సిలువ మరణం. పై వచనాల్లో చివరిది యేసు ప్రభువు స్వయంగా పలికినది. అపరాధుల పాపాల్ని యేసు భరించాడు. శ్రమలను భరించాడు. వారి స్థానంలో మరణించాడు.



ఆయనలా చేయకపోయి వుంటే వారు ఎన్నటెన్నటికీ నాశనం అయ్యేవారు. తమ స్వంత మార్గాలు – పాపపు మరణపు మార్గాలు – విడిచి ఆయన వైపు తిరిగే వారే ఆయన గొర్రెలు. వారు ఆయనలో నమ్మకముంచుతారు. వారి కొరకు ఆయన పొందిన మరణాన్ని వారు ఒప్పుకుంటారు. ఆయన్ను అనుసరిస్తారు. ఆయన వారికి నిత్యజీవం ఇస్తాడు.

నీవాయనకు లోబడకపోయినట్లయితే, నిన్ను రక్షించేందుకు ఆయన చేసిన కార్యాన్ని నిర్లక్ష్యం చేసినట్లయితే నీవు లోతైన, మహా ప్రమాదంలో ఉన్నావు జాగ్రత్త. దానికి అంతులేదు. నీవాయన గొర్రెగా మారాలంటే ఆయన వైపు తిరగాలి. ఆయన్ని నీ హృదయంలోకి, జీవితంలోకి ఆహ్వానించాలి.

"ప్రభువైన యేసు క్రీస్తు మీద నమ్మకం పెట్టు. అప్పుడు నీకు పాపవిముక్తి కలుగుతుంది." – అపొ.కా. 16:31.

●

---

మరిన్ని వివరాలకు–

GRACE MINISTRIES





# ప్రత్యామ్నాయం

"టామీ, నేను కొంచెం బస్తీ దాకా వెళ్లొస్తాను" తన అయిదేళ్ల కొడుకుతో చెప్పిందా విధవరాలు.

"నిన్ను వదిలి వెళ్లటం నాకిష్టం లేదు. అలాగని నాతోపాటు తీసుకెళ్లనూలేను. అది చాలా దూరం. నువ్వు నడవలేవు.

అంతదూరమూ నిన్ను ఎత్తుకోలేను. పైగా నీకు తెల్సుకదా ఆ దారిలో ఏ బస్సూరాదు. ఏంచేస్తాం, ఈ మారుమూల మన ఇల్లు తప్ప మరోటి మనకి కనబడదు. ఫరవాలేదు కదా. భయపడకు నాన్నా, నిన్నేమైనా చెయ్యడానికి ఇక్కడెవరూ లేరులే". ఆమె టామీని ఎత్తుకుని ముద్దాడి, వెళ్తూ వెళ్తూ చెప్పింది,

"అన్నట్టు చెప్పటం మర్చిపోయాను– ఆ అగ్గిపుల్లల్ని ముట్టుకోవద్దు. నీకు చాలాసార్లు చెప్పారు. గుర్తుంది కదా? ఈ చెక్కఇల్లు బూడిదవటానికి ఎంతో నిప్పు అవసరంలేదు. చాలా జాగ్రత్తగా ఉండాలి సుమా. నేను సాధ్యమైనంత త్వరగా వచ్చేస్తాను నాన్నా, సరేనా?".

"అలాగే అమ్మా, నేనేమి చెయ్యను. కంగారు పడొద్దు. ఉండనా?"

టామీ ఇలా ఒంటరిగా ఉండటం జీవితంలో ఇదే మొదటిసారి. ఇంట్లో ప్రతి గదీ తిరిగాడు. అటూ ఇటూ చూసాడు. అమ్మ వచ్చేంతవరకు ఎలా కాలక్షేపం చేయాలో తెలీడంలేదు. చాలా సేపు ఆట బొమ్మలతో ఆడాడు. తమకిష్టమైన పుస్తకాల్లో బొమ్మల్ని చూసాడు. డబ్బాలోని బిస్కెట్లు రెండు తీసుకుని తింటూ అలా ముందు గదిలోకి వచ్చాడు. అక్కడి చలి కుంపటి దాటుతూంటే అరపైన ఒక అగ్గిపెట్టె కనిపించింది.

"అబ్బో ఇవి నాకు అందనంత ఎత్తులో ఉన్నాయి. పైగా అమ్మ వాటిని ముట్టుకోవద్దు అంది". అనుకుంటూ వేరే గదిలోకి వెళ్లాడు. కొద్దిసేపయ్యాక మళ్లీ ముందుగదిలోకి వచ్చాడు. అగ్గిపెట్టెను చూసాడు.

వద్దన్నవాటి పైనే ఆకర్షణ. 'ముట్టుకోవద్దు' అనే ఆజ్ఞ ముట్టుకోవాలనిపించేలా చేస్తుంది. ఇది చిన్న పిల్లల విషయంలో మరింత నిజం.

"నేను కుర్చీ ఎక్కితే అందుతుందేమో" అనుకున్నాడు. "అగ్గిపెట్టె తీసుకుంటాను కానీ పుల్లల్ని వెలిగించను".

కుర్చీని అరకు దగ్గరగా లాగాడు. కుర్చీ పైకెక్కి, తన చిన్ని చేతితో తడిమి అగ్గిపెట్టె అందుకున్నాడు. క్రిందికి దిగి కిటికీకి దగ్గరగా నేలపైన కూచున్నాడు. అగ్గిపెట్టె వంక చూస్తూ ఉన్నాడు.

"తెరిచి చూస్తే నష్టం ఏముంది?" అనుకున్నాడు. నేను అగ్గిపుల్ల వెలిగించను కదా."

అగ్గిపుల్ల వెలిగించాల్సిన అవసరం అతనికి లేదు. కానీ ఎలా వెలిగించాలో తెలుసు. అగ్గిపెట్టె తెరిచి పుల్లల్ని తదేకంగా చూస్తున్నాడు.



తన మనసులో ఏం జరుగుతుందో మనకి తెలీదు. మెల్లగా ఒక అగ్గిపుల్ల తీసి చేతిలో ఉంచుకున్నాడు. వెలిగించాలన్న కోర్కెను ఆపుకోలేకపోయాడు. న్యూస్ పేపర్లో ఒక ముక్క చింపి వెలిగించి చూడాలనుకున్నాడు. అగ్గిపుల్ల గీసాడు. పేపరు కాలటం చూస్తున్నాడు. మెల్లగా పేపరు నుండి మంటలు కొంచెం పైనే ఉన్న కర్టన్‌కు అంటుకున్నాయి. వెంటవెంటనే అతివేగంగా గొడంతా నిప్పులంటుకున్నాయి.

ఒక పెద్ద కోకతో గదిలో కిటికీ దగ్గర ఒక మూలకు పరిగెత్తాడు. గట్టిగా చేతులు కట్టుకుని ఏడుస్తున్నాడు. అతని కన్నీళ్లన్నీ కలిసినా ఒక్క జ్వాలని ఆర్పలేవు. చేసిన తప్పును వెనక్కి తీసుకోలేడు. తన తప్పిదం వల్ల కలిగిన ఈ పర్యవసానం నుండి తననెవరూ విడిపించలేరు.

కానీ ఒక్కరున్నారు! అప్పుడే అమ్మ హడావుడిగా బస్సీ నుండి ఇల్లు చేరుకుంది. కిటికీల్లో నుండి, పైకప్పులో నుండి వస్తున్న మంటల్ని చూసింది. ఇల్లంతా తగలబడిపోతోంది. ఆమె ఇప్పుడేం చేస్తుంది? క్షేమంగా బయట నిలబడి, "నా కొడుకు అగ్గిపుల్లలతో ఆడి ఉంటాడు. తప్పుచేసాడు. తన స్వంత చేష్టలకు ఫలితాన్ని అనుభవిస్తున్నాడు వాడ్ని చావనీ!" అని తనలో తాను అనుకుంటుందా?

ఎన్నడైనా, ఏ తల్లయినా అలా ఆలోచించిందా? ఏ తల్లీ అలా చేయదని మనకు తెలుసు. గ్రద్ద బారి నుండి తన పిల్లను రక్షించుకునేందుకు మెరుపువేగంతో గూటిని చేరిన పక్షిలా, ఆమె కాలుతున్న తలుపుల గుండా లోనికి దూసుకెళ్లింది. తనకేమైనా అవుతుందోనని ఆలోచించలేదు. కాలుతున్న గదుల్లోకి, మంటల్లోకి, తన ముద్దుల కొడుకుని పిలుచుకుంటూ పరుగెత్తింది. ఎట్లకొలకు బెడ్‌రూంలో ఒక మూల ముడుచుకుని నిలబడిన కొడుకుని చూపింది. వాడు బతికే వున్నాడు! ఆమె హృదయంలో సంతోషం గంతులేసింది.

అంతలోనే ఆమె బట్టలకు మంటలంటుకున్నాయి. ఆమె కాలిపోతుంది. ఆమె చాలా పొగను పీల్చేసింది. కానీ తన కన్నా తన కొడుకే ఆమెకు ముఖ్యం. వెంటనే కిటికీ బద్దలు కొట్టింది. వాడ్ని ఎత్తి కిటికీ గుండా బైటికి క్షేమంగా విసిరేసింది.

"పరిగెత్తు టామీ! దూరంగా పరిగెత్తు!" ఆమె అరుస్తోంది. అతనలాగే చేసాడు. కానీ ఆమె చేయలేదు. ఒళ్లంతా కాలిపోతుండగా, పొగంతా ముక్కుల్లోకి వెళుతుండగా ఆమె ప్రాణాన్ని బలిగొంది. అతని



తప్పిదం యొక్క పర్యవసానం ఆమెపైబడింది. అతన్ని రక్షించటం కోసం, అతని స్థానంలో ఆమె చనిపోయింది. మరణం అతన్ని బలితీసుకునేదే. కానీ అతనికి బదులుగా ఆమె తనకు తానే ప్రాణాలు పణంగా పెట్టి అతన్ని కాపాడింది.

మనుషులు దేవుని కన్నా మంచివారా? దేవుని కన్నా అత్యధికంగా ప్రేమిస్తూ, అత్యంత త్యాగపూరితంగా, తమ ఆప్తుల్ని కాపాడుకుంటారా? అలా అనటం తప్పవుతుంది. ఒక తల్లి హృదయంలో అంత ప్రేమ దేవుడు కాకపోతే ఎవరు పెట్టారు? స్వార్ధరహిత త్యాగగుణాన్ని ఎవరిచ్చారు? సృష్టి ఆరంభంలో దేవుడు తన పోలికలో మనిషిని చేసాడు. ఈ గుణాలు వారిలో ఉండటం సహజమే అయితే అత్యంత స్థిరంగా, అత్యంత శక్తివంతంగా, అత్యంత నిర్దిష్టంగా ఏ తల్లీ ప్రేమించలేనంత అధిక ప్రేమ కేవలం దేవునిదే. ఆయన పేరే ప్రేమ.

చరిత్ర ప్రారంభంలో మనిషి తన తిరుగుబాటు, మూర్ఖపు క్రియల వలన ఒక మహాజ్వాలకు ఆజ్యం పోసాడు. యావత్ మానవజాతి కన్నీళ్లన్నీ కలిసినా ఆ జ్వాలను ఆర్పలేవు. రక్షించేందుకు ఆ పాపపు మంటల్లోకి వెళ్లేదెవరు?

దేవుడు వెళతాడు. వెళ్లాడు కూడా! పరలోకం నుండి భూమి మీదకు క్రీస్తు రావటంలోని ఆంతర్యమిదే. చెడు కోర్కెలు, దుష్క్రియలు, ద్వేషం, హింస, అన్యాయం, క్రూరత్వం, ఇంకా ఆయన ద్వేషించే, అసహ్యించుకునే ఇతరమైన వాటితో తగలబడిపోతున్న ఈ లోకాన్ని ఆయన చూసాడు. అటువంటప్పుడు తన అతిలోక సౌధంలో కూర్చుని, ఇదంతా మానవాళి తప్పనీ, ఏమి చేయకుండా ఉంటాడా? ఆయన అటువంటి దేవుడు కాడు.

ఈ విశ్వాన్ని చేసిన మహా సృష్టికర్త, ప్రమాదంలో ఉన్న వారిని రక్షించడానికి, దగ్ధమైపోతున్న ఈ లోకంలోనికి దిగివచ్చాడు. వారి కోసం చనిపోవడం ద్వారా ఆయన వారిని రక్షించాడు. ఈ పరలోకపు కాంతి రేఖే బైబిలంతటా ప్రకాశిస్తున్నది.

బైబిల్లోని ఈ క్రింది వచనాలు గమనించండి:

"సోదరులారా, నేను మీకు ప్రకటించిన శుభవార్త ఇప్పుడు మీకు తెలియజేస్తున్నాను. మీరు అంగీకరించినది ఇదే. ఇందులోనే నిలిచి ఉన్నారు. మీరు వట్టిగా నమ్మనివారైతే, నేను మీకు ప్రకటించిన ఉపదేశం గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే దీనివల్లే మీకు పాపవిముక్తి